క్లుప్తంగా

సుప్రీంకోర్టు తొలి మహిళా జడ్జికి ఘన నివాళి

గిద్దలూరు రూరల్: సుప్రీంకోర్టు తొలి మహిళా జడ్జి పాతిమా మూడు రోజుల క్రితం అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో ఆమెకు స్థానిక బీజేపీ నాయకులు పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధికారప్రతినిధి డాక్టర్ జేవీ నారాయణ మాట్లాడుతూ జడ్జిగా పాతిమా ఎన్నో సేవలు దేశానికి అందించారని కొనియాడారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు రామాంజనేయులు, చంద్రమోహన్, మారుతి, పిడతల రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి ఆర్థిక సాయం

గిద్దలూరు రూరల్: పట్టణంలోని పీఆర్ కాలనీ సంజీవిని అనాథ వృద్ధాశ్రమానికి కొమరోలు మండలం అలసందరపల్లె గ్రామానికి చెందిన కైపా వెంకట ప్రతాప్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆయన తండ్రి వెంకటరెడ్డి రూ.10 వేలు శుక్రవారం ఆశ్రమం నిర్వాహకులు రాజశేఖర్‌ను కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి


పూజలు చేస్తున్న భక్తులు

పొదిలి: స్థానిక విరాట్‌నగర్‌లోని గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో 415వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘ రాష్ట్ర నాయకులు శామంతపూడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షురాలు వినుకొండ శ్యామల మల్లికార్జున, నిమ్మల సూర్యం, శేఖర్, కళ్యాణ్, గోవిందయ్య, వీరేంద్రబాబు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి

దొనకొండ: స్థానిక ఆనంద ఆశ్రమంలో జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి 415వ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి పంచామృత అభిషేకాలు, అష్టోత్తర సహస్ర నామావళి, విశేష పూజలు నిర్వహించారు. గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భైరవానంద స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాత్రికి భజన కార్యక్రమం ప్రదర్శించారు.

బైకు అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

ముండ్లమూరు: మండల కేంద్రం ముండ్లమూరు పోలీస్‌స్టేషన్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడటంతో అన్నపురెడ్డి బాపిరెడ్డికి గాయాలయ్యాయి. తాళ్లూరు మండలం తురకపాలెం గ్రామానికి చెందిన బాపిరెడ్డి శుక్రవారం బర్లీ పొగనారు కోసం కురిచేడు మండలం యోగిరెడ్డిపాలెం వెళ్లి తీసుకొస్తున్నాడు. తిరిగి స్వగ్రామం వస్తుండగా దర్శి–అద్దంకి ప్రధాన రహదారిలో ముండ్లమూరు పోలీస్‌స్టేషన్ వద్ద రోడ్డుపై ఉన్న స్పీడ్ బ్రేకర్‌ను గమనించక పోవడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. బాపిరెడ్డికి గాయాలయ్యాయి. స్థానిక ఆర్‌ఎంపీ వద్ద చికిత్స చేయించుకున్నాడు.

రేపు కోటి దీపోత్సవం

బేస్తవారిపేట: స్థానిక అంబా మల్లేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, సాయంత్రం 6 గంటల నుంచి కోటి దీపోత్సవం ఉంటుందన్నారు. పూజలో పాల్గొనే దంపతులు పూజా సామగ్రి తెచ్చుకోవాలని కోరారు. స్థానిక చిన్న కంభం రోడ్డులోని కాశీచంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా ఆదివారం కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, స్వామివారికి అభిషేకాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

పంటల సస్యరక్షణపై అవగాహన


ఏలూరులో కంది రైతులకు సూచనలిస్తున్న ఏవో

పొదిలి రూరల్: మండలంలోని ఏలూరు, తలమళ్ల గ్రామాల్లో సాగు చేసిన పైర్లను శుక్రవారం వ్యవసాయాధికారి ఎస్‌కే జైనులాబ్దిన్ పరిశీలించారు. ముందుగా తలమళ్లలో గ్రామ విత్తన ఉత్పత్తి పథకం కింద సాగు చేసిన బీపీటీ 5204 రకం వరి సాగును పరిశీలించారు. అనంతరం ఆర్బీకేలో రైతులకు శిక్షణ ఇచ్చారు. వరిలో ఉల్లికోడు ఆకుముడత, అగ్గితెగులు, దోమపోటు నుంచి కాపాడుకోవల్సిన చర్యలపై అవగహన కల్పించారు. అనంతరం ఏలూరులో జాతీయ ఆహార భద్రత మిషన్ కింద 50 ఎకరాల్లో సాగు చేసిన కంది పంటను పరిశీలించారు. కందిలో పూత పురుగు, ఆకు చుట్టుపురుగు, ఎండు తెగులు, వెర్రి తెగులు నివారణ చర్యలను వివరించారు. ఏఈఓ వెంట వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం


దర్శి: మాట్లాడుతున్న వెంకటరెడ్డి


కంభం: జంగంగుంట్లలో..


బేస్తవారిపేట: అక్కపల్లెలో..


ముండ్లమూరు: ఈదరలో..


మార్కాపురంలో సంక్షేమ పథకాల బ్రోచర్ ఆవిష్కరిస్తున్న చైర్మన్ కృష్ణ, వైస్ చైర్మన్ ఇస్మాయిల్


దొనకొండ: బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు


పెద్దదోర్నాల: పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

దర్శి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని దేవవరంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి బోర్డులను ప్రారంభించారు. గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ షకీలా అమీన్‌బాషా, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

రాచర్ల: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎంపీపీ షేక్ ఖాశింబీ అన్నారు. మండలంలోని గుడిమెట్ట సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్.. కార్యక్రమం శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. తొలుత గుడిమెట్ట, ఒద్దులవాగుపల్లె సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఎంపీపీ ఖాశింబీ ఆవిష్కరించారు. జేసీఎస్ మండల కన్వీనర్ బెల్లం నాగిరెడ్డి, ఒద్దులవాగుపల్లె సర్పంచ్ వెంకట రంగారెడ్డి, రామాపురం సొసైటీ అధ్యక్షుడు మదిరె శ్రీరంగారెడ్డి, మాజీ సర్పంచ్ యదిరె చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

బేస్తవారిపేట: మండలంలోని అక్కపల్లెలో వై ఏపీ నీడ్స్ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. సచివాలయ ఆవరణలో సంక్షేమ పథకాల బోర్డు ఏర్పాటు చేశారు. బస్టాండ్ ఆవరణలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. మాజీ సర్పంచ్ కొండా వెంకటరెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: ప్రజల కోసం అహర్నిశలూ పోరాడే మన జగనన్నకు అందరం కలిసి మద్దతుగా నిలబడదామని ఎంపీపీ కడప లక్ష్మి అన్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని గడికోటలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టణంలోని క్లబ్ రోడ్డు సచివాలయంలో ఏర్పాటు చేసిన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాతా దీపికా, మండల కన్వీనర్ పూలి రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, కౌన్సిలర్ పెద్దవలి, మండల సచివాలయం కన్వీనర్ ఓబులరావు, పట్టణ సచివాలయం కన్వీనర్ ఈశ్వర్‌నాయుడు, శానిటరి ఇన్‌స్పెక్టర్ వలి, వైఎస్సార్ సీపీ నాయకులు, హారున్, గడికోట సర్పంచి శివయ్య, ఎంపీటీసీ పిడుగు శ్రీనివాసరెడ్డి, ఈఓఆర్డీ చెన్నారావు పాల్గొన్నారు.

దొనకొండ: జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామాల్లో సంక్షేమం అందని కుటుంబం లేదని జెడ్పీటీసీ మురికిపూడి సుధాకర్ తెలిపారు. మండలంలోని చందవరం సచివాలయం పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సర్పంచ్ వజ్రగిరి రాణి సాలోమన్ అధ్యక్షతన నిర్వహించారు. ఎంఎల్‌ఓ మార్టిన్, మండల సచివాలయ కన్వీనర్ గుంటు పోలయ్య, ఉప సర్పంచ్ చెంచిరెడ్డి, ఎంపీటీసీ బండారు రాజు, మాజీ సర్పంచ్ దేశిరెడి కోటిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శేషమ్మ, నాయకులు దగ్గుల వెంకటేశ్వరరెడ్డి, గుమ్మా వెంకటేశ్వర్లు, కోట్ల వెంకట నారాయణరెడ్డి, ఎగ్గోని గోవిందరెడ్డి, క్రిష్టారెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కంభం: జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ నేరుగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని జంగంగుంట్లలో ఏపీకి జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ ఎందుకు ముఖ్యమంత్రి కావాలో కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్‌లు మాసాని సుజాత, పల్నాటి బోడయ్య, ఎంపీటీసీ పాలగిరి శ్రీదేవి, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, వైఎస్సార్ సీపీ నాయకులు చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, శరభారెడ్డి, రామిరెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: వై.చర్లోపల్లి సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మజీద్, సర్పంచి కొండమ్మ, మాజీ సర్పంచ్ అల్లు రాంకోటిరెడ్డి, ఉప సర్పంచ్ అనంతరాజు, లాలునాయక్, నాయకులు అల్లు ఆంజనేయరెడ్డి, కొత్తకోట బాలరాజు, నన్నెబోయిన పుల్లయ్య, సంద్ర హనుమంతు, షోషల్ మీడియా కన్వీనర్ బ్రహ్మనందరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి పాల్గొన్నారు.

ముండ్లమూరు: అన్ని వర్గాల్లోని పేదలందరికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతుందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బిజ్జం వెంకట సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని ఈదరలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ వంగల పద్మావతి శ్రీనివాసరెడ్డి, ఎంఎల్‌ఓ నాగమల్లేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పాలెపోగు డగ్లస్, గోపనబోయిన ఫిలిఫ్‌రాజు, అడపాల వెంకటేశ్వరరావు, రవ్వారం పాల్గొన్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి పాలనలో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని లక్కవరంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందాలంటే ముఖ్యమంత్రిగా జగనన్న మళ్లీ రావాలన్నారు. ఈఓఆర్డీ కేజీఎస్ రాజు, ఏపీఎం దేవరాజ్ పాల్గొన్నారు.

మార్కాపురం టౌన్: పట్టణంలోని 2వ సచివాలయం పరిధిలోని 2, 3వ వార్డుల్లో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ మాట్లాడుతూ.. సచివాలయం పరిధిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.38.83 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. అనంతరం మఠం కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, పట్టణ జేసీఎస్ కన్వీనర్ రవిచంద్ర, వార్డు ఇన్‌చార్జి పీవీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పొదిలి రూరల్: మండలంలోని కొండాయపాలెంలో, నగర పంచాయతీలోని 5వ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు నిర్వహించారు. సచివాలయం పరిధిలో రూ.23 కోట్లు వెచ్చించినట్లు వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ముందుగా సంక్షేమ లబ్ధి డిస్‌ప్లే బోర్డులు, పార్టీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి ఈఓఆర్డీ కృష్ణ, రాష్ట్ర పార్టీ కార్యదర్శి కేవీ రమణారెడ్డి, పట్టణ అధ్యక్షురాలు నూర్జహాన్‌బేగం, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు, కల్లం సుబ్బారెడ్డి, వినోద్, జాకీర్, ఫిరోజ్, మస్తాన్‌వలి, శాంసన్ వీఆర్వో కె.సుబ్బారావు,పంచాయతీ కార్యదర్శి శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని చింతగుంట సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు రూ.11 కోట్లు వెచ్చించినట్లు ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్ పేర్కొన్నారు. సంక్షేమ లబ్ధి పట్టిక, పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి జనార్దన్, సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, గ్రామ పార్టీ కన్వీనర్ ఎంఆర్‌ఎఫ్ వెంకటేశ్వరరెడ్డి, గ్రామ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, ఉందేల వెంకటరెడ్డి, గంధం గురవారెడ్డి, బండి పకీర్‌రెడ్డి, శ్రీరాం శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి


మాట్లాడుతున్న ఎంపీపీ అమూల్య

కొమరోలు: ప్రజాసమస్యలపై అధికారులు, ప్రభుత్వ సిబ్బంది దృష్టి పెట్టాలని ఎంపీపీ కామూరి అమూల్య సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం ఆమె అధ్యక్షతన నిర్వహించారు. అధికారులను ప్రజాప్రతినిధులు వివిధ అంశాలపై, ప్రజాసమస్యలపై ప్రశ్నించారు. జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు నూతన విద్యుత్ మీటర్ల కోసం లబిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విద్యుత్‌శాఖ అధికారులు గ్రామ సచివాలయ కార్యదర్శుల సమన్వయంతో విద్యుత్ మీటర్లను అందించాలని కోరారు. ఎంపీపీ కామూరి అమూల్య మాట్లాడుతూ గ్రామ సచివాలయాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు చేయాలని, ప్రజలకు ప్రభుత్వ పథకాలు, రాయితీలపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది ఫీల్డ్‌కు వెళ్లి ప్రజాసమస్యలను తీర్చాలని, సిబ్బంది కార్యాలయాలకు పరిమితం కాకుండా ఉండాలన్నారు. ఎంపీడీఓ డి.నరసయ్య, తహసీల్దార్ రమాదేవి, మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు అవసరమైన సేవలు అందించండి


సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌డీవో సాయికుమార్

యర్రగొండపాలెం: లబ్ధిదారులకు అవసరమైన సేవలు అందించాలని డీఎల్‌డీవో టీవీఎస్ సాయికుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశం భవన్‌లో ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శులు, వైద్యాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు పరుస్తున్న పథకాలు, గ్యాస్ కనెక్షన్‌లు, ఆరోగ్య సేవలు, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం, మంచి పౌష్టికాహారం, నాణ్యమైన విద్య లాంటి సౌకర్యాలను సమాజంలోని చివరి వ్యక్తి వరకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వికాస్ భారత్ సంకల్ప్ యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. తహసీల్దార్ కె.రవీంద్రరెడ్డి, ఎంపీడీవో కేవీ నాగేశ్వరప్రసాద్ పాల్గొన్నారు.

38 అంగన్‌వాడీల అభివృద్ధికి నిధులు మంజూరు


మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీనివాసరెడ్డి

పొదిలి: పొదిలి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 38 అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి నిధులు మంజూరైనట్లు సీడీపీఓ సుధమారుతి తెలిపారు. శుక్రవారం ప్రాజెక్టు కార్యాలయంలో కార్యకర్తలకు నిధుల వినియోగంపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ మాట్లాడుతూ.. మదర్స్ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సూపర్‌వైజర్, కార్యకర్త, ప్రభుత్వ పాఠశాల టీచర్, పిల్లల తల్లులు ముగ్గురితో కమిటీ ఏర్పాటు చేసుకుని, బ్యాంకులో జాయింట్ అకౌంట్ తీసుకోవాలని చెప్పారు. ఎంఈఓ ఎం.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఈ నిధులతో ప్రభుత్వ భవనాలు ఉండే కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణం, మంచినీరు, విద్యుత్, రంగులు వేయించుకునే పనులకు ఖర్చు చేయవచ్చని స్పష్టం చేశారు. సమావేశంలో సూపర్‌వైజర్లు సావిత్రి, సుభాషిణి, సుచరిత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్ల అద్దాలు పంపిణీ


కళ్ల అద్దాలు పంపిణీ చేస్తున్న ఎంఈవో

యర్రగొండపాలెం: స్థానిక పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు శుక్రవారం ఎంఈవో పి.ఆంజనేయులు కళ్ల అద్దాలు పంపిణీ చేశారు. గత సెప్టెంబరులో ఆయా పాఠశాలల్లో ప్రత్యేక ఐ క్యాంప్‌లు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. కంటి లోపం ఉన్న 132 మంది విద్యార్థులను గుర్తించి వారికి కళ్ల అద్దాలు పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. చెంచు గురుకుల పాఠశాలల్లో 33 మంది విద్యార్థులకు, కేజీబీవీలో 23 మందికి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 46 మందికి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 30 మంది ప్రకారం 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. మిగిలిన పాఠశాలల్లో కూడా త్వరలో కంటి పరీక్షలు నిర్వహించి లోపమున్న వారికి కళ్ల అద్దాలు పంపిణీ చేస్తామని చెప్పారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ హెరాల్డ్, డాక్టర్ గురుస్వామి, ఆయా కళాశాలలు, పాఠశాలల ప్రిన్సిపాల్స్,హెచ్‌ఎంలు సలాంఖాన్, రవిబాబు, ఎస్.తిరుమలదేవి, విజయకుమార్, బ్రహ్మనాయక్, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం


విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం

తర్లుపాడు: మండలంలోని చెన్నారెడ్డిపల్లి జెడ్పీ పాఠశాల విద్యార్థులు 67వ స్కూల్ గేమ్స్‌లో భాగంగా జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన సందర్భంగా హెచ్‌ఎం వై.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. విద్యార్థులు స్పందన, పూజిత, సీహెచ్ తనీష్‌రెడ్డి, సీహెచ్ గురుకీర్తిని ప్రత్యేకంగా అభినందించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. పీఈటీ రాజారపు అచ్చయ్యను అభినందించారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి, విద్యార్థుల ప్రతిభను కొనియాడారు.

పెళ్లి కుమార్తెకు ఆర్థిక సాయం


పెళ్లి కుమార్తెకు నగదు అందజేస్తున్న కృష్ణారెడ్డి

దొనకొండ: స్థానిక బ్రహ్మరావుపేటకు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త, ఉప సర్పంచ్ కుందుకూరు వెంకటేశ్వర్లు అలియాస్ కొండలు కొన్నేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుమార్తె వివాహం విషయం మండల మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి.. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి సమకూర్చిన రూ.25 వేలు నగదును కృష్ణారెడ్డి చేతుల మీదగా పెళ్లి కుమార్తెకు శుక్రవారం అందజేశారు. వారి కుటుంబ సభ్యులు శివప్రసాదరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సర్పంచ్ కదం శ్రీనివాసులు, ఇండ్ల శ్రీనివాసులు, సీతిరాల రామయ్య పాల్గొన్నారు.

కార్బోఫ్యూరాన్ గుళికలు చల్లుకోవాలి

బేస్తవారిపేట: మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు ఎకరాకు 10 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని, కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు ఎకరాకు మూడు కిలోలు మొక్క సుడుల్లో వేయాలని ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని పూసలపాడు, ఒందుట్ల గ్రామాల్లో మొక్కజొన్న, మిరప పంటలను ఆమె పరిశీలించారు. మిరప పంటలో నీలిరంగు, పసుపు రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేసుకోవాలని, పురుగుమందులు వేపనూనెతో కలిపి పిచికారీ చేసుకోవాలని తెలిపారు. డీఆర్‌సీ ఏఓ వీవీ శేషమ్మ, ఏఓ జక్కం మెర్సీ, వీఏఏ నవీన్, గణేష్ పాల్గొన్నారు.

వర్షంపై రైతుల హర్షం

కొనకనమిట్ల: మండలంలో మూడు రోజులుగా మోస్తరు వర్షం కురవడంతో భూములు పదునెక్కాయి. పలు గ్రామాల్లో లోతట్టు పొలాల్లో వర్షం నీరు చేరింది. ఖరీఫ్, రబీలో సాగు చేసిన పత్తి, కంది, అలసంద, మినుము, పొగాకు పంటలకు ఈ వర్షం ఉపయోగకరమని, మెట్ట పంటలు జీవం పోసుకున్నాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్బీకేలతో రైతన్నలకు మేలు


సీతానాగులవరంలో ఆర్‌బీకే వద్ద ప్రజాప్రతినిధులు, నాయకులతో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి
- సీతానాగులవరంలో నూతన ఆర్బీకే ప్రారంభం

తర్లుపాడు: రైతులకు ఎరువులు, విత్తనాలు అందించడంతోపాటు అనేక సలహాలు, సూచనలిస్తూ, ఈ క్రాప్ నమోదు చేస్తూ రైతు భరోసా కేంద్రాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సీతానాగులవరంలో నూతన ఆర్బికేను సర్పంచ్‌లు ఆంజనేయులు, నవ్య, ఎంపీటీసీ అంకయ్యతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆర్బీకే, సచివాలయ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని మిగిలిన రాష్ట్రాల్లో ఇదే విధానాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. సీఎం వైఎస్ జగన్ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ రైతులకు అనేక విధాలుగా సాయం అందిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక బస్టాండ్ సెంటరులో నాయకులతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరించారు. జగనన్న ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి ఫ్లెక్సీని ఆవిష్కరించారు. సచివాలయ పరిధిలో రూ.18 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. తొలుత ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు దాసయ్య, ఎంపీటీసీ సాలమ్మ, రమణయ్య, హరి, బి.సుబ్బమ్మ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, ఏడీ రమాదేవి, ఎంపీడీఓ నరసింహులు, పీఆర్ ఏఈ శ్రీనివాసరెడ్డి, ఏఓ వెంకటేశ్వర్లు, ఏపీఎం పిచ్చయ్య, వైస్ ఎంపీపీలు కె.సుజాత, మండల పార్టీ అధ్యక్షుడు మురారి, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ సత్యనారాయణరెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు పెద్దమస్తాన్, కో ఆప్షన్ సభ్యుడు అక్బర్ అలీ, రైతు సంఘ నాయకులు వెన్నా సత్యనారాయణరెడ్డి, పార్టీ నాయకులు, సచివాలయ, సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కూరగాయల పెంపకంపై అప్రమత్తంగా ఉండాలి


పంటలు పరిశీలిస్తున్న రవి వెంకన్నబాబు

దర్శి: కూరగాయ పెంపకంపై పురుగులు, తెగుళ్ల బెడద నుంచి అప్రమత్తంగా ఉండాలని మండల ఉద్యానశాఖ అధికారి ఎం. రవి వెంకన్నబాబు సూచించారు. మండలంలోని చందలూరు, వెంకటాచలం పల్లి గ్రామాల్లో వివిధ రకాల కూరగాయలు, పండ్ల తోటలను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఖరీఫ్ సీజన్‌కు టమాటా, కాకర, గుమ్మడి, దోస, దొండ వంటి కూరగాయల తోటలు గత వర్షాభావ పరిస్థితుల్లో కొంత దెబ్బతిన్నాయన్నారు. ఇటీవల కురిసిన వర్షాలు కొంత ఉపశమనం కల్పించాయని చెప్పారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పంటలు పూత, కాయ దశలో ఉన్నందున మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. హైబ్రీడ్ సాగుకు హెక్టార్‌కు రూ.20 వేలు అందిస్తున్నామని చెప్పారు. దొండ పందిళ్లకు హెక్టారుకు రూ.25 వేలు అందిస్తున్నామని చెప్పారు. వీఏఏ సామ్లానాయక్, జాన్‌గోర్డెన్ పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు వైద్య పరీక్షలు


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

మార్కాపురం: పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలో స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ పెడుతున్నామని ప్రిన్సిపాల్ భాను తెలిపారు. భవిత కేంద్రం నుంచి డాక్టర్ కిశోర్, దంతవైద్యులు శ్రీహరిరెడ్డి, ఫిజియోథెరపిస్ట్ యశ్వంత్‌బాబు, ఆడియోలజిస్టు అశోక్‌రెడ్డి, స్పెషల్ ఎడ్యుకేటర్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొని సేవలందించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

ఎస్టీ రైతులకు పొగాకు యాజమాన్యంపై అవగాహన

పొదిలి: జన జాతీయ గౌరవ దివస్ సందర్భంగా పొగాకు సాగు చేసే ఎస్టీ రైతులకు యాజమాన్య పద్ధతులకు సంబందించి ఎస్టీ రాజుపాలెంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వేలం కేంద్రం అధికారి జి.గిరిరాజ్‌కుమార్ మాట్లాడుతూ.. పొగాకు బోర్డు ద్వారా రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, రాయితీల గురించి వివరించారు. వర్షాకాలంలో పొగ తోటలను కాపాడుకునే విధానాల గురించి చెప్పారు. రైతులకు టార్పాలిన్ పట్టలు పంపిణీ చేశారు. ముందుగా గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐటీసీ మేనేజర్ జి.వెంకటేష్, ఎం.రోహిత్, జి.రవిబాబు, కె.దుర్గా ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

మానవ పరిణామ క్రమాన్ని అర్థం చేసుకోవాలి

పొదిలి: మానవ పరిణామ క్రమాన్ని విద్యార్థి దశ నుంచే అర్థం చేసుకోవాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు కె.సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక కేజీబీవీలో జీవ పరిణామ దినోత్సవ సందర్భంగా బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే సైన్స్‌పై ఆసక్తి పెంచుకోవాలన్నారు. విశ్వం ఎలా ఏర్పడింది, జీవం ఎలా ఆవిర్భవించింది, మనిషి భూమిపై ఎలా ఏర్పడ్డాడు, కాలక్రమంలో ఎలా అభివృద్ధి చెందాడు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. జేవీవీ జిల్లా కార్యదర్శి దేవప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు జూపల్లి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ అనూరాధ, ఉపాధ్యాయులు కసుమూరు, ఎలిజబెత్ తదితరులు పాల్గొన్నారు.